క్లుప్తంగా

ఏటీఎం మోడల్‌తో నిరంతర ఆదాయం



నకరికల్లు: ఏటీఎం మోడల్‌లో పంటలను సాగు చేయడం ద్వారా రోజువారి ఆదాయాన్ని పొంద వచ్చని ప్రకృతి వ్యవసాయ జిల్లా అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ ప్రేమ్‌రాజ్ తెలిపారు. మూడు రోజుల శిక్షణ తరగతుల్లో భాగంగా నకరికల్లు, కారంపూడి వీపీఏలకు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను బుధవారం సందర్శించి సాగు విధానాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ ఏటీఎం విధానంలో 15 నుంచి 20 రకాల తీగ, దుంపజాతి, ఆకుకూరలు, కూరగాయలు వేయాలన్నారు. సాగు ప్రారంభించిన 15 నుంచి 20 రోజుల నుంచే ఆదాయం మొదలవుతుందన్నారు. కనీసం 20 సెంట్ల భూమిలో ఏటీఎం మోడల్‌లో సాగుచేసి నిరంతర ఆదాయం పొంద వచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయంలో పంటలకు వినియోగించే ద్రవ, ఘన జీవామృతాలు, బీమామృతం, నీమాస్త్రం తయారు చేయడం, వాడే విధానాలపై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఎస్‌ఎఫ్‌ఏ అప్పలరాజు, మాస్టర్ ట్రైనర్ బాజీబాబు, మోడల్ మేకర్ హసీనా, యూనిట్ ఇన్‌చార్జిలు రామసుబ్బారెడ్డి, జ్యోతి, ఐసీఆర్‌పీలు, రైతులు పాల్గొన్నారు.

క్రోసూరు పీఏసీఎస్ అధ్యక్షుడిగా శివనాగమల్లేశ్వరరావు



క్రోసూరు: క్రోసూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సొసైటీ అధ్యక్షుడిగా జనసేన నాయకుడు కడియం శివనాగమల్లేశ్వరరావు బుధవారం ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్, జనసేన గుంటూరు జిల్లా అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు పాల్గొని సొసైటీ అధ్యక్షుడు, పాలక వర్గ సభ్యుల చేత ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన చైర్మన్ పాలకవర్గం సొసైటీ అభివృద్ధికి కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు యర్రం రామకృష్ణ, వెన్నా సాంబశివారెడ్డి, కంచేటి సాయిబాబు, నలజాల కోటేశ్వరరావు, శాఖమూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హనిమిరెడ్డికి నివాళులు



కుందురువారిపాలెం(ముప్పాళ్ళ): మండలంలోని కుందురువారిపాలెం గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు కుందురు హనిమిరెడ్డి(70) మృతదేహాన్ని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ రెడ్డి బుధవారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హనిమిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనతో పాటు సర్పంచ్ చయికం వెంకటప్పారెడ్డి, మాజీ జెడ్పీటీసీ ఇందూరి నరసింహారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఎంజేఎం రామలింగారెడ్డి, మాజీ మండల కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, పార్టీ నాయకులు కుందురు శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

ఎలక్ట్రీషియన్ మహేష్ బలవన్మరణం బాధాకరం



సత్తెనపల్లి: ఎలక్ట్రీషియన్ పాలేటి మహేష్ బలవన్మరణానికి పాల్పడటం బాధాకరమని వైఎస్సార్‌సీపీ సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవ్ రెడ్డి అన్నారు. సత్తెనపల్లి మండలం భీమవరం గ్రామంలో మృతుడు పాలేటి మహేష్ పార్థివదేహాన్ని బుధవారం ఆయన సందర్శించి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందించి పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఆయనతో పాటు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు ఉన్నారు.

మోసం చేయటం చంద్రబాబు నైజం

వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్‌భార్గవరెడ్డి



బాబు ష్యూరిటీ- మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డాక్టర్ గజ్జల, వైఎస్సార్‌సీపీ నాయకులు

లంకెలకూరపాడు(ముప్పాళ్ళ): ఎన్నికల ముందు హామీలిచ్చి గెలిచాక మోసం చేయటం చంద్రబాబు నైజం అని, అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ ఎవరంటే చంద్రబాబు అని చెప్పవచ్చని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవరెడ్డి అన్నారు. మండలంలోని లంకెలకూరపాడు గ్రామంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన అందిస్తే, కూటమి ప్రభుత్వం పాలన వదిలేసి రెడ్‌బుక్ రాజ్యాంగం పేరుతో అక్రమ కేసులు, అరెస్టులతో కాలం వెళ్లదీస్తుందన్నారు. అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ప్రశ్నిస్తే సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేస్తూ భయభ్రాంతులకు గురి చేయటం కూటమి పాలనలో పరిపాటిగా మారిందన్నారు. ఏడాది పూర్తయినా నేటికీ రేషన్‌కార్డులు, పేదలకు ఇళ్లు అందించిన పాపాన పోలేదన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి ప్రజల్లోకి ధైర్యంగా వెళ్లిన ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమని చెప్పారు. ముందుగా ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించారు. మహిళలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం పాలన తీరు, సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, మాజీ వైస్ ఎంపీపీ ఎంజేఎం రామలింగారెడ్డి, జెడ్పీటీసీ ఇందూరి నరసింహారెడ్డి, మాజీ మండల కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, ఎంపీటీసీ మలిరెడ్డి అనూష ప్రభాకరరెడ్డి, ఎస్సీ సెల్ కన్వీనర్ చావా రమేష్, మండల యూత్ కన్వీనర్ ఎస్కే సుభాని, వైఎస్సార్‌సీపీ నాయకులు కిక్కురు రామిరెడ్డి, దుగ్గెంపూడి స్వామి, మాజీ ఎంపీటీసీ గుర్రపుసాల జగ్గయ్య, యేరువ పున్నారెడ్డి, గూడెపు వెంకటరామిరెడ్డి, యర్రం సీతారెడ్డి, గండు శివరామిరెడ్డి, కర్నా శ్రీనివాసరెడ్డి, పల్లె గోపాలరెడ్డి, మారంరెడ్డి వీరారెడ్డి పాల్గొన్నారు.

పనిచేయని ఫోన్లు మాకొద్దు



సీడీపీవో కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు

పెదకూరపాడు: పనిచేయని ఫోన్లు మాకొద్దని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో బుధవారం బెల్లంకొండ మండలానికి చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు మండలంలోని 75త్యాళ్లూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో అందజేశారు. సీడీపీవో అందుబాటులో లేకపోవడంతో కార్యాలయంలో అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ లబ్ధిదారుల ఫొటోలు తీయాలన్నా ఫోన్లు పనిచేయడం లేదని, ఒకటికి నాలుగు సార్లు తీయవలసి వస్తుందన్నారు. పాత టెక్నాలజీ ఉండటంతో ఉపయోగపడటం లేదని, వెంటనే అధునాతన ఫోన్లు ఇవ్వాలని కోరారు. గ్రాడ్యుటీ కూడా అంగన్వాడీ కార్యకర్తలు ఎప్పుడు ఉద్యోగ విరమణ చేస్తే అప్పుడు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యోగస్తుల పేరుతో తల్లికి వందనం అంగన్‌వాడీలకు ఖాతాలలో జమ కాలేదని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఉద్యోగులమన్న నెపంతో తెల్లరేషన్ కార్డులు కూడా ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సీఐటీయూ నాయకులు సూరిబాబు, యూనియన్ ప్రతినిధులు విజయలక్ష్మి, శోభ, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

13న జాతీయ లోక్ అదాలత్

సత్తెనపల్లి: జాతీయ లోక్ అదాలత్ ద్వారా పెండింగ్ కేసులు పరిష్కరించుకోవాలని సత్తెనపల్లి మండల న్యాయ సేవాధికార కమిటీ చైర్మన్, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వి.విజయ్ కుమార్‌రెడ్డి బుధవారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు వారి ఆదేశాల ప్రకారం ఈ నెల 13న మండల న్యాయ సేవా కమిటీ సత్తెనపల్లి వారి ఆధ్వర్యంలో సత్తెనపల్లిలోని అన్ని కోర్టులలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించబడుతుందన్నారు. ఈ లోక్ అదాలత్‌లో సివిల్ తగాదాలు, బ్యాంకు కేసులు, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మనోవర్తి కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, రెవెన్యూ కేసులు, ప్రీ–లిటిగేషన్ కేసులు పరిష్కరించబడతాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

రమేష్ యాదవ్‌పై దాడి హేయం

వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజారపు



సత్తెనపల్లి: కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం నల్లగొండ వారి పల్లె గ్రామంలో వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ రాజగోళ్ళ రమేష్ యాదవ్, వేల్పుల రాములపై దాడి హేయమైన చర్య అని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీనియర్ న్యాయవాది రాజారపు శివనాగేశ్వరరావు అన్నారు. సత్తెనపల్లిలో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ టీడీపీ గుండాలు పట్టపగలే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని, పులివెందుల జెడ్పీటీసీ ఉపఎన్నికల నేపథ్యంలో టీడీపీ మూకలు దాడులు చేసి భయానక వాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు. ఓటమి భయంతోనే ఈ దాడులు చేస్తున్నారన్నారు. రమేష్ యాదవ్‌పై జరిగిన దాడి, యావత్ బీసీ కులాలపై జరిగిన దాడిగా అభివర్ణించారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందన్నారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, బీసీ సెల్ పట్టణ అధ్యక్షుడు గోరంట్ల తిరుమలరావు, నాయకులు తుమ్మల వెంకటేశ్వరరావు, వరికల్లు కోటేశ్వరరావు, గడ్డం వెంకటేశ్వర్లు, లోకమాధవ, గంట ఏసుబాబు, మండడపు శివసాయి పాల్గొన్నారు.

ముఖ ఆధారిత హాజరుతో బినామీలకు చెక్

డ్వామా జిల్లా ఫైనాన్స్ మేనేజర్ హీరాలాల్ నాయక్



మాట్లాడుతున్న డ్వామా జిల్లా ఫైనాన్స్ మేనేజర్ హీరాలాల్ నాయక్

సత్తెనపల్లి: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కార్మికులందరికీ ముఖ ఆధారిత హాజరు తీసుకొని రెండు పూటలా వారిచే పని చేయించాలని నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) జిల్లా ఫైనాన్స్ మేనేజర్ హీరాలాల్ నాయక్ అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉపాధి హామీ పథకం సిబ్బందికి బుధవారం నిర్వహించిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా హీరాలాల్ నాయక్ మాట్లాడుతూ ముఖ ఆధారిత హాజరుతో బినామీలను అరికట్టవచ్చన్నారు. ఉపాధి కూలీలు రెండు పూటలా హాజరును యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా జీయో ఫెన్సింగ్, జీయో ట్యాగింగ్, ఈఎంఎంఎస్, హార్టికల్చర్, రికార్డుల నిర్వహణ గురించి అవగాహన కల్పించారు. శిక్షణలో ఎంపీడీవో బండి శ్రీనివాసరెడ్డి, సత్తెనపల్లి క్లస్టర్ ఏపీడీ పి.వెంకటనారాయణ, ప్లాంటేషన్ మేనేజర్ శిరీష, రిసోర్స్ పర్సన్ వెంకటస్వామి, హరిత, రాజవర్ధన్, రమణమూర్తి, ఈసీలు, జేఈఈలు, టీఏలు, బీఎఫ్‌టీలు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు తప్పక చేయించాలి



కండ్లకుంటలో రైతులకు సూచనలిస్తున్న ఏవో దేవదాసు

నకరికల్లు: సాగులో ఉన్న పంటలకు ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించాలని ఏవో కె.దేవదాసు రైతులకు సూచించారు. మండలంలోని కండ్లకుంట గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి అర్హత ఉన్నప్పటికీ లబ్ధిపొందని రైతులు రైతు సేవ కేంద్రంలోని సిబ్బందిని సంప్రదించి నమోదు చేసుకోవాలన్నారు. ఖరీఫ్‌లో సాగు చేస్తున్న పంటలకు ఈ క్రాప్ నమోదు చేయడం ద్వారా సంక్షేమ పథకాల లబ్ధి చేకూరుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకుడు కె.అఖిల్, రైతులు రావెల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో ‘పొలం పిలుస్తోంది’



గోళ్ళపాడులో పొలం పిలుస్తోందిలో వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు

ముప్పాళ్ళ: మండలంలోని గోళ్ళపాడు, కుందురువారిపాలెం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో ఏవో ఎస్.శ్రీధర్‌రెడ్డి పాల్గొని విత్తనాల ఎంపికలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. విత్తనాలు కొనుగోలు చేసిన సమయంలో దుకాణదారుని వద్ద నుంచి బిల్లు తీసుకొని భద్రపరచుకోవాలన్నారు. పత్తిలో యాజమాన్య పద్ధతులు, ఎరువుల వాడకం గురించి వివరించారు. సాగులో యూరియా వాడకం తగ్గించుకోవాలని సూచించారు. ఏఈవో డేవిడ్, రైతులు పాల్గొన్నారు.

లద్దెపురుగు నియంత్రణకు ఆముదపు మొక్కలు నాటాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో సుబ్బారెడ్డి

సత్తెనపల్లి: పత్తిలో పొగాకు లద్దె పురుగు నియంత్రణకు ఎకరాకు 10 ఆముదపు మొక్కలు నాటాలని ఏవో బి.సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని గుడిపూడి, లక్ష్మీపురం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఏవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం పత్తి పైరులో పచ్చ దోమ, తామర పురుగు గమనించటం జరిగిందని నివారణకు ఎసిఫేట్ 350 గ్రా. లేదా ఏసిటామిప్రిడ్ లేదా థైయోమిథాక్సమ్ 40 గ్రా. లేదా పిప్రోనిల్ 400 మీలీ 200 లీటర్ల నీటిలో కలిపి పది రోజులకు మందులను మార్చుతూ పిచికారీ చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ పథకంకు అర్హత కలిగి అర్హుల జాబితాలో పేర్లు లేని వారు మీ గ్రామంలోని రైతు సేవ కేంద్రం సిబ్బంది ద్వారా అన్నదాత సుఖీభవ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

టీకాల కంటే విలువైనవి తల్లిపాలు



మాట్లాడుతున్న సూపర్‌వైజర్ ప్రమీల



లగడపాడులో తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ ఇమాంబి

సత్తెనపల్లి: టీకాల కంటే తల్లి ముర్రుపాలు ఎంతో విలువైనవని ఐసీడీఎస్ సత్తెనపల్లి ప్రాజెక్టు సూపర్‌వైజర్ పి.ప్రమీల అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని 24వ వార్డులోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బిడ్డ పుట్టిన మరుక్షణమే బిడ్డకు తల్లి ముర్రుపాలు పట్టించడం వలన శిశువు ఆరోగ్యంగా ఎదగడానికి అవసరమైన పోషకాలు అందుతాయన్నారు. బాల్యవివాహాలతో అనేక అనర్థాలు తలెత్తుతాయని, వీటి నిర్మూలనకు అందరూ కృషి చేయాలన్నారు. ఏఎన్‌ఎం ప్రమీల మాట్లాడుతూ తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు. తల్లిపాలతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ రేవతి, అంగన్‌వాడీ కార్యకర్తలు సువార్త, మాణిక్యం, అంజనీదేవి, గౌరి, భానుమతి, షేక్ నజ్మా, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

లగడపాడులో తల్లిపాల వారోత్సవాలు

పెదకూరపాడు: తల్లి పాలతో తల్లికీబిడ్డకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని పెదకూరపాడు సెక్టార్ సూపర్‌వైజర్ షేక్ పెద్ద ఇమాంబి అన్నారు. మండలంలోని లగడపాడు గ్రామంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా అవగాహన ర్యాలీ, తల్లులకు, కుటుంబ సభ్యులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఇమాంబి మాట్లాడుతూ ముర్రుపాలు పుట్టిన బిడ్డకు తాగించడం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. సకాలంలో బిడ్డలకు, తల్లులకు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు కె.గ్రేసమ్మ, ఆశా కార్యకర్తలు రాణి, స్వర్ణలక్ష్మి, మహిళా పోలీసు భార్గవి, శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు తల్లిపాలు పట్టించాలి

పెదకూరపాడు: గ్రామంలోని 5, 6 వార్డుల్లో బుధవారం ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పర్యటించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే లాభాలను వివరించారు. సీహెచ్‌వో అనుపమ మాట్లాడుతూ బిడ్డ ఎదుగుదలకు తల్లిపాలు ఎంతో అవసరమన్నారు. ఏఎన్‌ఎం అనూష, సాయి తిరుమల, అంగన్‌వాడీ కార్యకర్త బీబీ సామ్రాజ్యం, ప్రవంతి, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు సంజీవని

బెల్లంకొండ: తల్లిపాలు బిడ్డకు ఆరోగ్య సంజీవని వంటివి అని ఐసీడీఎస్ మాచాయపాలెం సెక్టార్ సూపర్‌వైజర్ వనజ తెలిపారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం మండలంలోని వెంకటాయపాలెం గ్రామంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణులు, బాలింతలకు వివరించారు. ఆమె మాట్లాడుతూ తల్లిపాల ద్వారా బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. చిన్న తనంలో ఎక్కువ రోజులు తల్లిపాలను తాగిన పిల్లలు ఎక్కువ రోగ నిరోధక శక్తిని కలిగి ఉంటారని తెలిపారు. ప్రతి తల్లి తప్పనిసరిగా బిడ్డలకు తల్లిపాలనే తాగించాలని సూచించారు. అనంతరం పోషకాహార పదార్థాల ప్రదర్శన నిర్వహించారు. తల్లులు, అంగన్‌వాడీలతో సూపర్‌వైజర్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎంలు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రబాలెంలో తల్లిపాల వారోత్సవాలు

ఎర్రబాలెం(క్రోసూరు): మండలంలోని ఎర్రబాలెం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ క్రోసూరు సెక్టార్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి పాల్గొని బిడ్డకు తల్లిపాల విశిష్ట, ఆవశ్యకత గురించి తల్లులకు వివరించారు. బిడ్డ పుట్టిన అరగంట నుంచి తల్లిపాలను ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ రజని, ఏఎన్‌ఎం ధనలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న సీహెచ్‌వో, అంగన్‌వాడీలు



తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి



తల్లిపాలపై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ వనజ

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

రాజుపాలెం: మండలంలోని గణపవరం సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతుల నిమిత్తం బలిజేపల్లి, ఉప్పలపాడు, రామిరెడ్డిపేట, ఇనిమెట్ల గ్రామాలకు గురువారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని విద్యుత్ ఏఈ కోటా పెదమస్తాన్ బుధవారం తెలిపారు. ఈ విషయాన్ని వినియోగదారులు, రైతులు గమనించాలని కోరారు.

బెల్లంకొండ: మండలంలోని పాపాయపాలెం సబ్‌స్టేషన్ పరిధిలో పాపాయపాలెం గ్రామంలో గురువారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని బెల్లంకొండ ఏఈ పవన్ కుమార్ తెలిపారు. గ్రామంలో 11 కేవీ లైన్లకు మరమ్మతులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు గ్రామంలో విద్యుత్ సరఫరా నిలిపివేనున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు, రైతులు సహకరించాలని కోరారు.

బెల్ట్‌షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

నూజెండ్ల: గ్రామాల్లో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వినుకొండ ఎక్సైజ్ సీఐ దేవర శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోనిఅయినోలు,దాట్లవారిపాలెం (రెడ్డిపాలెం) గ్రామాల్లో విస్తృత దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా ఎక్సైజ్ సీఐ దేవర శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు మేరకు గ్రామాల్లో అనధికారకంగా మద్యం సీసాలను అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. అయినోలు గ్రామానికి చెందిన రెవళ్ళ కిరణ్ కుమార్, దాట్లవారిపాలెం గ్రామానికి మక్కెళ్ళ ఏడుకొండలు అను వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఇద్దరు దగ్గర నుంచి 20 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

ఏటీఎం మోడల్‌తో నిరంతర ఆదాయం

నకరికల్లు: ఏటీఎం మోడల్‌లో పంటలను సాగు చేయడం ద్వారా రోజువారి ఆదాయాన్ని పొంద వచ్చని ప్రకృతి వ్యవసాయ జిల్లా అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ ప్రేమ్‌రాజ్ తెలిపారు. మూడు రోజుల శిక్షణ తరగతుల్లో భాగంగా నకరికల్లు, కారంపూడి వీపీఏలకు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను బుధవారం సందర్శించి సాగు విధానాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ ఏటీఎం విధానంలో 15 నుంచి 20 రకాల తీగ, దుంపజాతి, ఆకుకూరలు, కూరగాయలు వేయాలన్నారు. సాగు ప్రారంభించిన 15 నుంచి 20 రోజుల నుంచే ఆదాయం మొదలవుతుందన్నారు. కనీసం 20 సెంట్ల భూమిలో ఏటీఎం మోడల్‌లో సాగు చేసి నిరంతర ఆదాయం పొందవచ్చన్నారు. ప్రకృతి వ్యవసాయంలో పంటలకు వినియోగించే ద్రవ, ఘన జీవామృతాలు, బీమామృతం, నీమాస్త్రం తయారు చేయడం, వాడే విధానాలపై శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ ఎస్‌ఎఫ్‌ఏ అప్పలరాజు, మాస్టర్ ట్రైనర్ బాజీబాబు, మోడల్ మేకర్ హసీనా, యూనిట్ ఇన్‌చార్జిలు రామసుబ్బారెడ్డి, జ్యోతి, ఐసీఆర్‌పీలు, రైతులు పాల్గొన్నారు.

• పైపులైన్లకు లీకులు.. వృథాగా తాగునీరు



గుండ్లపల్లిలో పైపులైన్ పగలడంతో వృథాగా పోతున్న తాగునీరు

నకరికల్లు: మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో తాగునీటి సరఫరా పైపులు ధ్వంసం కావడంతో తాగునీరు వృథాగా పోతుంది. తాగునీరంతా డ్రైనేజీలో కలసి పారుతోంది. గ్రామంలోని ప్రధాన వీధిలో ఇటీవల విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేశారు. ఆ క్రమంలో గోతులు తవ్వడంతో తాగునీటి పైపులైన్‌లు ధ్వంసమయ్యాయి. గ్రామంలోని మంచినీటి చెరువు నుంచి తాగునీటి సరఫరా చేసే పైపుల గుండా వచ్చేనీరు డ్రైనేజీలో కలుస్తుంది. దీంతో పలు వీధుల్లో తాగునీటి సరఫరా లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు స్పందించి పగిలిపోయిన పైపులైన్‌లకు మరమ్మతులు చేసి తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

అణగారిన వర్గాల కోసం జీవితం త్యాగం చేసిన గద్దర్



గద్దర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్, దళిత మహసభ, ప్రజాసంఘాల నాయకులు

సత్తెనపల్లి: ఆదివాసీల హక్కులు, రైతు కూలీలు, దళితులు, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం తన గళాన్ని పాటల రూపంలో వినిపించి తన జీవితం త్యాగం చేసిన మహనీయుడు గద్దర్ అని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది దాసరి జ్ఞాన్‌రాజ్‌పాల్ అన్నారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కాంగ్రెస్, దళిత మహాసభ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బుధవారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్ఞాన్‌రాజ్‌పాల్ మాట్లాడుతూ గద్దర్ తన బ్యాంకు ఉద్యోగాన్ని కూడా వదిలేసి, పేద ప్రజల కోసం దండకారణ్యంలో, మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనుల హక్కుల కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఇదే క్రమంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా చుండూరు గ్రామంలో 34 సంవత్సరాల క్రితం అగ్రవర్ణ భూస్వాముల అమానుషమైన దాడిలో చనిపోయిన 8 మంది దళితుల ఆత్మకు శాంతి చేకూరాలని, చుండూరు కేసులో దోషులైన అగ్రవర్ణ భూస్వాములకు, ఏ విధమైన శిక్షలు విధించకుండా న్యాయాన్ని అపహాస్యం చేశారన్నారు. చుండూరు దోషులకు శిక్ష పడేవిధంగా దళిత మహా సభ, కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో దళిత మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొరబండి ఆంథోనీ, పీసీసీ కార్యదర్శి మాధంశెట్టి వేదాద్రి, అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జిల్లెల్ల పాల్‌రాజు, నాయకులు పోతల సంగీతరావు,షేక్ హైదర్ ఆలీ, షేక్ మస్తాన్‌వలి, కోట పాటి సాంబశివరావు, సిద్దెల మోహన్‌రావు, మంగళపూరి శంకర్ ఉన్నారు.

పెదకూరపాడు జెడ్పీ పాఠశాలలో హిరోషిమా డే



పెదకూరపాడు: యుద్ధాలు మానవ వినాశకాలని పెదకూరపాడు జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి.రమణ అన్నారు. బుధవారం పెదకూరపాడులోని జెడ్పీ పాఠశాలలో హిరోషిమా డే సందర్భంగా యుద్ధాలు వలన కలిగే వినాశనాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ప్లకార్డులు, కొవ్వొత్తులతో యు ద్ధం వద్దు... శాంతి ముద్దు, అణ్వాస్త్రాల కన్నా... అన్నవస్త్రాలే మిన్న అంటూ ర్యాలీ చేశారు. రెండవ ప్రపంచ యుద్ధంలో మృతి చెందిన లక్షలాది మందికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రమణ మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో 1945 ఆగస్టు 6వ తేదీన జపాన్‌లో హిరోషిమా నగరంపై అమెరికా అణుబాంబు ప్రయోగించిందని అందులో జపాన్ పౌరులు లక్షలాది మంది మృతి చెందారని గుర్తు చేశారు. యుద్ధాలు మానవ వినాశనానికి మూలమన్నారు. మానవ చరిత్రలో ఒక దుర్దినమన్నారు. విద్యార్థి దశ నుంచే యుద్ధాల వలన కలిగే వినాశనంపై అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.